# MARKING SCHEME FOR SAMPLE QUESTION PAPER (2017-18)
## for the Board Exams March / April - 2018

# తెలుగు

**TELUGU** **Marks: 80**

**Class: X** **(Code:007)** **Time : 3Hrs**

### భాగం – ఎ (SECTION-A)

**1) ఈ క్రింది గద్యమును చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులను ఎన్నుకొని వ్రాయండి.**

**5×2=10**

**జవాబులు**

i) ఆ) పాశ్చాత్యులు

ii) ఆ) గాథా సప్తశతి

iii) ఇ) జె.టి.యస్.హాల్డేన్

iv) అ) ఇండోయూరోపియన్ భాష

v) అ) తెలుగు

■ **సరియైన జవాబు వ్రాసినచో 2 మార్కులు ఇవ్వవలెను.**

### భాగం – బి (SECTION-B)

**2) క్రింద విషయాన్ని వివరిస్తూ లేఖ వ్రాయండి.** **1×5=5**

**లేఖ రచనా నియమాలు**

■ (స్థలం, తేదీ, సంబోధన, చిరునామా, సంతకం) – 2 మార్కులు
1/2 1/2 1/2 1/2

■ విషయాను గుణంగా రాస్తే – 2 మార్కులు

■ వాక్యనిర్మాణం, అక్షర దోషాలు లేకుండా రాస్తే – 1 మార్కు

**విషయ విపులీకరణ**

ఈ అంశం పై అనేక విధాల ప్రయత్నం చేసాను పత్రికల దృష్టికి తీసుకువచ్చినా ప్రయోజనం లేకపోయింది. రోడ్డు రవాణ అధికారిగా మీరు చర్యలు తీసుకొని సగటు మరణాలను తగ్గిస్థారని ఆశిస్థున్నాను

3) క్రింది వానిలో ఏదైనా ఒక అంశమును గురించి (200) రెండు వందల పదాలకు మించకుండా వ్యాసం వ్రాయండి. **1×8=8**

- ఉపోద్ఘాతం - 2 మార్కులు
- విషయ విశ్లేషణ - 3 మార్కులు
- **ముగింపు:** సరియైన ముగింపు, జాతీయాలను ఉపయోగించుట మున్నగు అంశములతో వ్రాసినచో - 2 మార్కులు
- చక్కని వాక్యనిర్మాణానికి - 1 మార్కు
- 8 అక్షర దోషములకు 1 మార్కు తగ్గించవలెను సరియై భావం కల్గిఉన్నచో సగము కన్నా ఎక్కువ మార్కులు తగ్గించరాదు.

**i) <u>ప్రపంచ శాంతి</u>**

**ఉపోద్ఘాతం :** 'శాంతి' అంటే 'ఓర్పు' అని అర్థం. భాదలు, దు:ఖాలు, ప్రకృతివైపరీత్యాలు, మానవ కల్పితమగు ఉపద్రవాలు ప్రాణి కోటికి కష్టనష్టాలు కల్గిస్తున్నాయి. లోకపుమనుగడకు ముప్పు తెచ్చిపెడుతున్నాయి. భూమండలంపై ఉన్న సమస్త జీవకోటి ఎటువంటి ఉపద్రవాలు లేకుండా సుఖంగా జీవించటమే ప్రపంచశాంతి.

**విషయ విశేషణ :** సహజంగా ప్రకృతివైపరీత్యాల వల్ల మానవాళికి కష్టాలు కల్గుతాయి. భూకంపాలు, వరదలు, తుఫానులు, అతివృష్టి, అనావృష్టి వంటి వాటివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వాటివల్ల కలిగే నష్టాన్ని తగ్గించడానికి శాస్త్రజ్ఞులంతా ప్రయత్నిస్తున్నారు.

మానవ కల్పితాలైన ఉపద్రవాలు యుద్ధాలు మొదలైనవి ప్రపంచశాంతికి తీరని ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నాయి. యుద్ధాల వల్ల రెండు పక్షాల వారికి తీవ్రనష్టం వాటిల్లుతుంది. 1914లో జరిగిన మొదటి ప్రపంచ యుద్ధం, 1939 నుండి 1945 వరకు జరిగిన రెండవ ప్రపంచ యుద్ధం వల్ల ప్రజల్లో భయాలు, ఆందోళనలు పెరిగి అశాంతి వాతావరణం నెలకొంది. మొదటి ప్రపంచ యుద్ధానంతరం 1920లో ఏర్పడిన నానాజాతి సమితి, 1945లో ఏర్పడిన ఐక్యరాజ్య సమితి ప్రపంచశాంతికి సరైన కృషి చేయలేకపోయాయి.

నేడు శ్రీలంక తమిళుల సమస్య, పాకిస్తాన్ కాశ్మీరుల సమస్య, దక్షిణాఫ్రికా వర్ణవివక్షత, పంజాబ్‌లోని టెర్రరిస్టుల చర్యలు మొదలైనవి మరో ప్రపంచ యుద్ధానికి దారీ తీస్తాయేమోననే భయాందోళనలు కల్గిస్తున్నాయి.

**ముగింపు :** నేడు ప్రపంచ శాంతి నెలకొల్పడానికై వివిధ దేశాలు గణనీయమైన కృషి చేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి కూడా ప్రపంచ శాంతిని నెలకొల్పడానికై తనవంతు పాత్రను పోషిస్తుంది. మన భారతదేశం కూడా శాంతికాముక దేశం కాబట్టి ప్రపంచ శాంతిని నెలకొల్పడానికై గాంధీ సిద్ధాంతాలను,

నెహ్రూ పంచశీల సూత్రాలను ఆదర్శంగా తీసుకొని ప్రపంచ దేశాలతోపాటు తనవంతు పాత్ర పోషిస్తుందని చెప్పటంలో ఏమాత్రం అతిశయోక్తిలేదు.

"రక్తపాతం రగిలే సెగ వంటిది. అది తనతో పాటు అందరినీ దహించి వేస్తుంది." కాబట్టి మానవులంతా క్షమాగుణం కలిగి శాంతియుత జీవనానికై ప్రాధాన్యతనిస్తే మానవాళి మనుగడ మహిమాన్వితమౌతుంది. అప్పుడే ఈ సమస్త ప్రపంచం స్వర్గతుల్యమౌతుంది" అని నా భావన.

## ii) జలవనరుల సంరక్షణ

**ఉపోద్ఘాతం :** సమస్త ప్రాణులకు నీరే ప్రాణాధారం. అందుచేతనే పంచభూతములలో నీరు ముఖ్యమైనదిగా పరిగణింపబడుతోంది. కనుక నీటికి "జీవనం" అనేపేరుంది. వర్షపునీరు ప్రాణులకు జీవనంగా సమకూరుస్తోంది. నీటిని వ్యర్థం చేయకనిలువ చేసి అవసరమైన ప్రదేశాలకు తరలించుటకు ప్రాజెక్టులు నిర్మించబడ్డాయి.

**విషయ విశేషణ :** నీటిసౌకర్యం విరివిగా గల తావులందే జననివాసమధికంగా ఉంటుంది. అట్టి ప్రాంతాలలోనే నాగరికతలు పెంపొందినాయి. మనది వ్యవసాయక దేశం. మనరైతులు ఋతుపవనాలపై ఆధారపడి వ్యవసాయం సాగిస్తారు. అత్యధికజనాభగల మనదేశంలో అధికాహారోత్పత్తికై భారత ప్రభుత్వం జల విద్యుత్సంఘాల నేర్పాటుచేసింది. కీ॥శే॥డా.కె.యల్ రావుగారు మనకు చిన్నతరహా ప్రాజెక్టులకు రూపకల్పన చేసి నిర్మించారు. మత్స్యపరిశ్రామాభివృద్ధికి, రవాణా సౌకర్యాభివృద్ధికి విద్యుచ్ఛక్తిని ఉత్పాదించుటకు, వరదలనరికట్టుటకు ప్రాజెక్టుల నిర్మాణం అత్యవసరం నాగార్జున సాగర్, శ్రీశైలం, తుంగభద్ర, హిరాకుడ్, భాక్రానంగల్ మొదలగు ప్రాజెక్టులు ముఖ్యమైనవి.

**ముగింపు :** పూర్వం రాజులు పెద్దపెద్ద చెరువులు త్రవ్వించి జలవనరులకు ఉపయోగపడ్డారు. వాటివలన పంటలు కూడ పండించారు. ప్రస్తుతం మన ప్రభుత్వం కూడా నీటి వనరుల విషయంలో శ్రద్ధతీసుకొని నిర్మించినచో దేశం పురోభిద్ధిచెందగలదు.

## iii) మాతృభాషలో విద్యాబోధన

**ఉపోద్ఘాతం :**

1) భాష మనస్సులో ఉన్న భావాన్ని ఎదుటవారికి తెల్పుటకు సహాయపడేది.
2) ఉగ్గుపాలతో తల్లిదండ్రుల నుండి నేర్చే భాష తల్లి భాష, మాతృభాష
3) అట్టి మాతృభాషలో ప్రావీణ్యం కల్గి ఉండే భాషలో విద్యనేర్పడానికి మాతృభాషలో విద్యాబోధన అంటారు.

**విషయ విశ్లేషణ :**

1) శిశువు పుట్టినది మొదలు శబ్దాలను అనుకరిస్తూ తల్లి మాటలనే వింటూ మాటను నేర్చుకుంటాడు.

2) విని అర్థం చేసుకునే అవగాహన కల్గి ఉంటాడు కాబట్టి అలాంటి తల్లిభాషలో అర్థం చేసుకోవడం సులభం సమాధానాలు సొంతమాటల్లో చెప్పడం తేలిక.

3) "పరభాష ద్వారా నేర్చేవిద్య సోపానాలు లేని సౌధంలాటింది". అని విశ్వకవి రవీంద్రులు అన్నారు.

4) సాంకేతిక పదాలు మాతృభాషలో వ్రాయలేమని ప్రాంతీయ భాషలో మంచి ఉద్యోగం పొందడం కష్టమని కొందరు తల్లిదండ్రులు ఆంగ్లభాషలో విద్యబోధన వైపు మొగ్గుచూపుతున్నారు.

**ముగింపు :**

"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపిగరీయసి" అంటారే మరి మాతృభాషకూడా జనని జన్మభూమితో సమానమే కదా! మాతృభాషలో విద్యాబోధన అంటే తల్లిపాలతో శిశుపోషణని మరిచి పోకుండా ఆచరించాలి "అమ్మపాల రుచులు అక్షరాలుగా మారి పసి పదాల మాతృ భాషయయ్యె మాతృభాషలో మమతను మరచిన జాతిలేదు. ప్రగతిలేదు.

పై ముఖ్య అంశలలో కొన్నిటిని ఉపయోగిస్తూ వ్యాసాన్ని విపులంగా వ్రాసినచో పూర్తి మార్కులు ఇవ్వబడును.

## iv) అంతరిక్ష విజ్ఞానం

**ఉపోద్ఘాతము :** మనము నివసించే ఈ భూ భాగం నుండి 200 కి॥మీ॥ పైకి వెళ్ళినచో వాయు మండలంలో చివరిదైన ఎక్సోస్ఫియర్ అనేది వచ్చును. అక్కడ దాదపు గాలి ఉండదని చెప్పవచ్చును దీనికే అతరిక్షం అని పేరు. అక్కడ ప్రయాణం చేయడమే అంతరిక్ష విజ్ఞానం. విజ్ఞాన శాస్త్రం అభివృద్ధి చెందింది. పూర్వ కవుల మాటలను కాదనేవారే లేరు. భూమి నుండి ఇతర గ్రహాలను అంతరిక్షంలో ఉండే వాటిని చూచి ఆనందించే స్థాయి నుండి వాటిని చేరాలనే కోరిక మనిషికి బలీయమైనది ఉపగ్రహాల నిర్మాణం మొదలైంది.

**విషయ విశ్లేషణ :** 1957లో రష్యా వారు కృత్రిమ ఉపగ్రహాన్ని నిర్మించి అంతరిక్షంలో ప్రయోగించారు. అది 97ని॥లకు ఒకసారి భూ ప్రదక్షణం చేసి అక్కడ పరిస్థితులను రేడియో ద్వారా భూమి పైకి ప్రచారం చేసారు.

**ప్రయోగించిన దేశాలు వాటి వివరాల గూర్చి:**

**భారతదేశ ప్రగతి :** 1983 నుండి ఈనాటి వరకు ప్రయోగించిన క్షిపణుల వివరణ వాటి ఉ పయోగము సాధించిన ఫలితములు తెల్పుట.

**ముగింపు :** చంద్రునిపై అన్ని వసతులను సాధించడం, విశ్వరహస్యాలను మేధాసంపత్తితో ఛేదించి ప్రజలకు మహోపకారులుగా నిలచిపోవడం రేపటి పౌరులైన నేటిబాలల నిరంతర కర్తవ్యం.

## భాగం – సి (SECTION-C)

**4) క్రింది పద్యపాదానికి గణవిభజన చేసి దిగువనీయబడిన ప్రశ్నలకు క్రింది జవాబులలో సరియైనదానిని ఎన్నుకొని వ్రాయండి. 4×1=4**

| భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| **జాతి శి** | **రస్సు నె** | **త్తికొని** | **క్ష్మాతల** | **వీధి ని** | **గౌరవా** | **న హుం** |

i) అ) ఉత్పలమాల

ii) ఆ) భ, ర, న, భ, భ, ర, వ

iii) ఇ) జా – క్ష్మా

iv) అ) 20

■ విద్యార్థి ఘన విభజనను పరిగణలోనికి తీసుకోనవసరం లేదు.

**5) క్రింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరియైనది ఎన్నుకొని వ్రాయండి. 2×1=2**

i) ఇ) యధాసంఖ్యాలంకారం

ii) ఆ) విశేషాన్ని సామాన్యం చేత సమర్థించడం.

**6) క్రింది ప్రశ్నలకిచ్చిన జవాబుల్లో సరియైనది ఎన్నుకొని రాయండి. 4×1=4**

i) ఆ) ఉపాధ్యాయురాలు

ii) ఆ) ఆ, ఈ, ఏ

iii) ఇ) కట్టెదురు

iv) ఆ) వాడు చక్రపాణి

**7) క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 2×1=2**

i) ఈ) దశకంఠుడు

ii) ఆ) సమాసంలో లోపించిన విభక్తులు కలిపి రాయుట

■ 4, 5, 6, 7 రోమన్లలో సరియైన జవాబు గుర్తించి వ్రాసినచో పూర్తి మార్కులు ఇవ్వవలెను.

**8) క్రింది జాతీయాలలో రెండింటికి అర్థం రాసి, సొంతవాక్య ప్రయోగం చేయండి. 2×2=4**

i) పరుశురామప్రీతి = సర్వం కాలిపోవడం, ధ్వంసమవడం

ii) తామరతంపర = సమృద్ధిగా

iii) ఎముకలేని చెయ్యి = దానగుణము కలిగియుండుట

iv) మిన్నందుకొను = ఆకాశాన్నితాకు / అభివృద్ధిచెందు

■ జాతీయ్య అర్థానికి – 1 మార్కు, సొంతవాక్యానికి – 1 మార్కు

**9) క్రింది వాటిలో రెండు సామెతలకు అర్థాలు వ్రాయండి. 2×1=2**

i) మంత్రాలకు చింతకాయలు రాలవు = వట్టిమాటలకు పనులు జరగవు

ii) ముంజేతి కంకణానికి అద్దమేల? = ప్రత్యక్షంగా కనిపించే దానికి సాక్ష్యం అవసరం లేదు

iii) జగమెరిగిన బ్రాహ్మణునికి జంధ్యమేల = లోకం ఎరిగిన వ్యక్తికి ఆధారాలు అనవసరం

iv) ఏరుదాటి తెప్పతగలేసినట్లు = అవసరం తీరిన వెంటనే నిర్లక్ష్యం వహించడం

■ సరైన అర్థం వ్రాసినచో - 1 మార్కు ఇవ్వవలెను

**10) క్రింది పదాలకు సరైన పర్యాయ పదాలు ఎన్నుకొని వ్రాయుము. 2×1=2**

i) ఆ) వెన్నెల, చంద్రిక

ii) అ) ఖగము, విహంగము

■ సరియైన సమాధానం గుర్తించినచో - 1 మార్కు ఇవ్వవలెను

## భాగం - బి (SECTION-B)

**11) క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు వ్రాయండి. 1×4=4**

■ సరియైన జవాబు వ్రాసినచో 3 1/2 మార్కులు, ప్రశ్న పరిచయానికి 1/2 మార్కు.

**i)**

1) ఆంధ్ర చారిత్రక ప్రాంతాల్లో అమరావతికి సమున్నతమైన స్థానం ఉంది. ఇది ఒక దివ్యధామం. బుద్ధదేవుని పాదస్పర్శతో పునీతమైంది.

2) ఎందరో రాజులు అమరావతిని పాలించారు. వివిధ మతాలు ఆచారవ్యవహారాలు సంస్కృతీ సాంప్రదాయాలు అమరావతిని మహోన్నత శిఖరంపైన నిల్పాయి.

3) ఆంగ్లేయులు, తురుష్కులకాంలో కొంత ప్రాభవాన్ని కోల్పోయినా గతవైభవ చిహ్నాలు తనలోనే భద్రంగా పదిలపరచుకుంది.

4) పంచారామ క్షేత్రాల్లో ఒకటిగా విరాజిల్లిన అమరావతి ఆధ్యాత్మిక కేంద్రం నాగార్జునుడు ఎన్నో విద్యాలయాలను స్థాపించి జగతికి మన నూతన రాష్ట్రానికి రాజధానిగా అమరావతి వైభవాల్ని ప్రపంచానికి చాటిచెప్పే ప్రయత్నం మన ప్రభుత్వం చేస్తుంది.

■ పాఠంలోని ఇవికాక ఏవైన సంబంధిత వాక్యాలు వ్రాసినచో కూడా పరిగణలోనికి తీసుకొనవలెను.

ii) చరిత్రలో స్త్రీలకు సముచిత స్థానం చరిత్రకారులు కల్పించలేకపోయారు. స్త్రీలు అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నా వారిని గుర్తించేవారు లేరు. పోరాటాలు, ఉద్యమాలు చేసి చివరకు ప్రాణత్యాగాలు చేసినా చరిత్ర నిర్మాతలు అక్కడక్కడ పౌడర్ అద్దినట్లు అద్దుతుంటారు. సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక వారసత్వం ఉందని గర్వంగా చెప్పుకోవచ్చు ఈ స్త్రీలందరూ కలసి చరిత్రను నిర్మించారని తలచుకుంటే గుండెలు బరువెక్కుతున్నాయి.

- ఈ అంశములకు మరికొన్ని విషయాలు పాఠం నుండి గ్రహించి తగిన భావం రాస్తే $3^1/2$ మార్కులు ఇవ్వచ్చును.

**12) క్రింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. 1×2=2**

i) చదువుకున్న వాళ్ళకి రూపాయి విలువ కూడ తెలియక ఉద్యోగ అన్వేషణ సాగిస్తారు. అవసారానికి అందరికాళ్ళు పట్టుకుంటారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఆలోచిస్తారు. సంఘం ఏదైనా తమ ఇల్లు మాత్రమే బాగుండాలని ఈ విధమైన ఆలోచనతో పల్లెటూళ్ళు ప్రయోజనాన్ని అర్థంచేసుకోరు. ఇవన్నీ చూస్తూ పల్లెటూళ్ళు తమ కష్టంతో విలాస జీవితాన్ని గడుపుతున్న పట్టణాలను చూస్తూ తమ ధౌర్భాగ్యానికి చింతిస్తూ కన్నీళ్ళు పెడుతున్నాయి.

ii) 1) ఎవరైన చిన్నతనంలో చదువుకుంటే పెద్దైన తరువాత సుఖపడవచ్చు.

2) మొదటి 20సం॥లు కష్టపడితే చక్కని ఉద్యోగం వచ్చి తరువాత బ్రతికే 80 సం॥ల సుఖజీవనం గడుపవచ్చు.

3) అందుకే మన ప్రభుత్వం పిల్లలు బడికి – పెద్దలు పనికి' అని నినాదిస్తుంది.

తదితర పాయింట్లు వ్రాసినచో పూర్తి మార్కులు ఇవ్వవచ్చును.

- ప్రతి పాయింటుకు 1/2 మార్కు, 4 పాయింట్లు వ్రాసినచో 2 మార్కులు

**13) క్రింది వానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి. 2×3=6**

- పరిచయం – 1 మార్కు, సందర్భం – 1 మార్కు భావం – 1 మార్కు

i) **పరిచయం :** కవి ధనగోపాల్ ముఖర్జీ

కాలం : 20వ శతాబ్దం

రచన : చిత్రగ్రీవం

**సందర్భం :** పక్షిపిల్ల ఎగరకపోవడం చూసి గిరికీలు కొడుతు తండ్రి పక్షి వచ్చి చిత్రగ్రీవాన్ని ప్రశ్నించిన సందర్భంలోనిది.

**భావం :** మూడు నెలలు నిండి చిత్రగ్రీవం ఎగరకపోవడం గమనించిన తండ్రి పక్షి చిత్రగ్రీవంతో ఇంకా ఎగిరే ప్రయత్నం చేయడంలేదని భావం.

ii) **పరిచయం :** రచయిత : చిన్నయ సూరి

కాలం : 19వ శతాబ్దం

రచన : నీతి చంద్రిక

పాఠం : ధన్యుడు

**సందర్భం :** హిరణ్యకుడు తన దుస్థితిని గురించి ఎవరికీ చెప్పుకోలేనని మంథరునితో పల్కుతున్న సందర్భంలోనది.

**భావం :** అసత్యమాడుట కంటే మౌనంగా ఉండడం ఉత్తమం అని భావం.

iii) **పరిచయం :** రచయిత : బోయి భీమన్న

కాలం : 20వ శతాబ్దం

పాఠం : జానపదుని జాబు

**సందర్భం :** పట్టణాల వలె, పల్లెటూళ్ళలో సమయాను సందర్భంగా పనులుజరగవని గ్రామాల్లో అస్థిర భావం తొలగాలని, పట్టణపు మిత్రునికి జానపదుడు వ్రాస్తున్న సందర్భంలోనిది.

**భావం :** జానపదుడు లేఖరాస్తున్న సందర్భంలో తన చెల్లెలు తనకు లెక్క చెప్పి పడుకోమని అన్నతో పల్కేనని భావం.

iv) **పరిచయం :** రచయిత : పులికంటి కృష్ణారెడ్డి

పాఠం : గోరంత దీపాలు

రచన : కథావాహిని

**సందర్భం :** కుర్రవాడ్ని చేరదీసి విద్యాబుద్దులు చెప్పించిన వృద్ధునితో తనకు ఉద్యోగం వచ్చినపుడు విద్యాలయాన్ని విడిచి వెళ్తున్నప్పుడు వృద్ధునితో పల్కు సందర్భంలోనిది.

**భావం :** వృద్ధుని విద్యానగంలో చేరిన రోజును తన పుట్టిన రోజుగా అనాధ బాలుడు జరుపుకుంటూ, తన జీవిత కాలమంతా తనకు లభించిన అదృష్టంగా భావిస్తున్నాడని భావం.

**14) క్రింది పద్యాలలో ఒకపద్యానికి ప్రతి పదార్థము రాయండి. 1×7=7**

■ కవి పరిచయం–1/2మార్కు, పాఠం పేరు–1/2మార్కు, అన్వయక్రమం–1/2మార్కు, ఒక్కొక్క లైనుకు 1మార్కు, (4 లైన్లుకు 4 మార్కులు) తాత్పర్యం–1మార్కు, క్రియా పదంతో ముగింపు–1/2 మార్కు

i) పట్టుగ నీశ్వరుండు తన పాలిట నుండిపుడిచ్చినంతలోఁ

**కవి పరిచయం :** రచయిత్రి : తరిగొండ వెంగమాంబ

కాలం : 18వ శతాబ్దం

శతకం : నృసింహాశతకం

పాఠం : శతక మధురిమ

} ఏ ఒక పరిచయం వాక్యం వ్రాసిన 1/2 మార్కు ఇవ్వవలెను

■ ప్రతిపదార్ధము ఒక్కొక్క లైనుకు 1మార్కు, (4 లైన్లుకు 4 మార్కులు)

**ప్రతిపదార్ధము :**

| | | |
|---|---|---|
| దయాపయోనిధీ | = | దయాసముద్రుడా! |
| తరిగొండ నృసింహా | = | తరిగొండలో వెలసిన నృసింహదేవా! |
| వివేకి | = | వివేకి అయినవాడు |
| ఈశ్వరుండు | = | భగవంతుడు |
| పట్టుగన్ | = | పట్టుదలతో |

తన పాలిటను + ఉండి = తన పక్షమున ఉండి

ఇప్పుడు + వచ్చిన + అంతలోన్ = ఇప్పుడు తనకు ప్రసాదించిన దానికి తగినట్లు

తిట్టక = నిందించకుండా

తేటగ = ఆప్యాయతతో

లాలనన్ + చేసి = లాలిస్తూ (ఆదరించి)

అన్నమున్ = అన్నమును (భోజనమును)

పెట్టు = పెట్టేటటువంటి

వివేకి = తెలివిగలవాడు

ఊరక + ఉండినన్ = ఎటువంటి ప్రార్థనలు చేయకపోయినా

మానసము = మనస్సును

పెంపు + ఒనరించుచు = అభివృద్ధిచేయుచూ

గుట్టుగ = రహస్యంగా

లక్ష్మిన్ = సంపదను

పొందున్ = పొందును

- అన్వయక్రమమునకు పై పద్యపదాలు చూడుము - 1/2 మార్కు
- తాత్పర్యమునకు పై అర్థాలన్ని కలిపి వ్రాయలెను - 1 మార్కు

ii) ఆకంఠంబుగ నిప్డ మాధుకర భిక్షాన్నంబు భక్షింపఁగా

**కవి పరిచయం :** కవి శ్రీనాథుడు

కాలం : 15వ శతాబ్దం

రచన : కాశీఖండము

} ఏ ఒక పరిచయం వాక్యం వ్రాసిన 1/2 మార్కు ఇవ్వవలెను

పాఠం : భిక్ష

- ప్రతిపదార్థము ఒక్కొక్క లైనుకు 1మార్కు, (4 లైన్లుకు 4 మార్కులు)

**ప్రతిపదార్థము :**

ఇప్డు = ఇప్పుడు

ఆ కంఠంబుగన్ = గొంతుదాక

భక్షింపగాన్ = తినడానికి

మాధూకర = భిక్షాటన చేయగా వచ్చే

భిక్షాన్నంబు = భిక్ష అన్నము

లేకున్నన్ (లేక+ఉన్నన్) = దొరకలేదని

కడు = మిక్కిలి

అంగలార్చెదవు = బాధపడుతున్నావుకదా!

మేలే ! = ఇది నీకు తగినదా?

లెస్స = బాగున్నది

శాంతుండే (శాంతుండవు + ఏ) = నీవు శాంత స్వభావుడవా?

కటకటా! = అయ్యయ్యో

నీవార ముష్టింపచుల్ = పిడికెడు వరిగింజలతో కడుపు నింపుకునేవారు

శాకాహారులున్ = శాకములను తినువారు

కందభోజుల్ = దుంపలను తినువారు

శిలోంఛప్రక్రముల్ = రోళ్ళవద్ద బియ్యాన్ని ఏరుకొని జీవనం సాగించేవారు

తాపసుల్ = మునులు

నీకంటెన్ = నీకన్నా కూడా

మతిహీనులే (మతిహీనులు + ఏ) = తెలివి తక్కువవారా? (కాదు)

- అన్వయక్రమమునకు పై పద్యపదాలు చూడుము – 1/2 మార్కు
- తాత్పర్యమునకు పై అర్థాలన్ని కలిపి వ్రాయలెను – 1 మార్కు

**15) క్రింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. 1×4=4**

- రచయిత, పాఠం పేరు – 1/2 మార్కు, విషయాన్ని సమగ్రంగా దోషరహితంగా వాచకమునందలి మాటలతో వ్రాసినచో – 3 1/2 మార్కులు

i) కవి : గడియారం వేంకట శాస్త్రి, పాఠం : మాతృభావన

యవన స్త్రీని బందీగా పట్టి తెచ్చినపుడు సోన్‌దేవునిచూచి “నీ ప్రాణానికి నీవే ఆపద తెచ్చుకుంటావా” అన్నప్పుడు శివాజీ స్త్రీలను బందీలుగా చేస్తే సహించలేడనీ ప్రాణం తీయటానికైనా సిద్ధపడతాడనీ మనకి అర్థమవుతుంది. అంతేగాక రాణివాసాన్ని బందీగా చేసినప్పుడు ఎర్రబడిన కన్నులతో, అదిరిపడే పై పెదవితో, గొప్ప హూంకారముతో, కదలాడే కనుబొమ్మ ముడితో శివాజీ సోన్‌దేవుని చూసి గర్జించాడని కవి చెప్పడంలో స్త్రీలను అవమానించడం శివాజీకి ఎంత భరించరానిదో అర్థమవుతుంది. వెంటనే వారిని విడిపించి స్త్రీలు శుభప్రదమైన ఈ హైందవ స్త్రీలపట్ల గల పవిత్ర భావం అర్థమవుతుంది. అనసూయ, సావిత్రి, సీత, సుమతి వంటివారిని అదృష్ట కల్పలతలు అని ప్రశంసించటంలో శివాజీ యొక్క ఔన్నత్యము కనపడుతుంది.

పులస్త్య బ్రహ్మ సంతానమైన రావణాసురుని పతనం గురించి ప్రస్తుతించటం, యవనదేశ పుణ్యస్త్రీని తన కన్నతల్లిగా భావించటం ఆయన వ్యక్తిత్వాన్ని సూచిస్తున్నాయి.

ii) కవి : విద్వాన్ విశ్వం, పాఠం : మాణిక్యవీణ

మంత్రాలతో చింతకాయలు రాలనట్టే పద్యధాటికి చింతలు దూరంకావు. యంత్రాలతో జబ్బులు

నయం కానట్టే మాయమాటలతో సామాజిక సమస్యలు తొలగిపోవు. సామాజిక అసమానతలు అనే రోగాలు కళ్ళముందు కన్పిస్తూ కలవర పెడుతున్నాయి. అంతరిక్ష ప్రయాణంలో అభివృద్ధిని సాధించడం వల్ల ఒరిగిందేమని కొందరు అనవచ్చు. శాస్త్ర సాంకేతిక ప్రగతిలో సమానంగా సామాజిక జీవనశైలి ఎదగడం లేదు. సగటుజీవి జీవనం ఇంకా పాతాళంలోనే ఉంది. ప్రకృతిని ఆరాధించడం నేర్చుకున్నాడు. ప్రకృతిని చూసి తనను తాను మైమరచి పాటలు పాడుతూ నర్తిస్తూ ఆనందడోలికల్లో తేలిపోయాడు. మానవుడు రాతా యుగపు చీకటిని చీల్చుకుంటూ నవీన విజ్ఞానపు వెలుతురులోకి ప్రవేశించాడు. మానవుడు అరుపుల నుండి అర్థవంతమైన మాటలను నేర్చుకొని వాటినుండి జానపదాలల్లినాడు. సారవంతమైన భూమి నుండి భుక్తిని పండించుకున్నాడు.

**16) క్రింది వానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి** **2×3=6**

- పరిచయం – 1 మార్కు, సందర్భం – 1 మార్కు, భావం – 1 మార్కు

i) **పరిచయం :** కవి : ఎర్రన కాలం : 14వ శతాబ్దం
రచన : నృసింహపురాణం పాఠం : వెన్నెల

**సందర్భం :** సంధ్యా సమయం తరువాత విశ్వమంతా చీకటి ఎలా వ్యాపించిందో కవి వర్ణించి చెప్తున్న సందర్భంలోనిదీ వాక్యం.

**భావం :** చీకటి భూమి, ఆకాశం, దిక్కులన్నీ ఒక దానిలో ఒకటి కలసిపోయినప్పుడు బ్రహ్మాండ ఖండం కాటుక నింపిన పెద్ద బరిణెలా ఉందని భావం.

ii) **పరిచయం :** కవి : అయ్యలరాజు రామభద్రుడు, కావ్యం "రామాభ్యుదయం"
పాఠం : సముద్ర లంఘనం

**సందర్భం :** హనుమంతుని శక్తి సామర్థ్యాలను గురించి కవి వర్ణిస్తున్న సందర్భం.

**భావం :** హనుమంతుని పిక్కల నుండి పుట్టిన గాలికి సముద్ర జలం చీలింది. ఆ దృశ్యం శేషుడు హనుమంతుని చూడ్డానికి తలుపులు తెరిచిన బలిచక్రవర్తి ఇంటివాకిలా? అన్నట్లుందని భావం.

iii) **పరిచయం :** కవి : విద్వాన్ విశ్వం, పాఠం : మాణిక్యవీణ

**సందర్భం :** ప్రకృతి నుండే మానవుడు అన్నీ నేర్చుకున్నాడని కవి వివరిస్తున్న సందర్భంలోనిది.

**భావం :** మానవుడు ఆటవిక దశలోనే గాన మాధుర్యంతో ఎండిన మోడులను కూడా చిగురింపచేశాడని భావం.

iv) **పరిచయం :** కవి : వడ్డాది సుబ్బరాయ కవి కాలం : 20వ శతాబ్దం
రచన : భక్త చింతామణి శతకం పాఠం : శతక మధురిమ

**సందర్భం :** మనిషి తన శరీరాన్ని, ఆత్మను అభిమానించినట్లుగానే దేశాన్ని, భాషను, మతాన్ని ఆచారాలను అభిమానించాలని తెలుపు సందర్భంలోనిది.

**భావం :** దేశ ఔన్నత్యానికి సాధనాలైన మంచి పనులు చేసేటట్టు తగిన బుద్ధి ప్రజలకు ప్రసాదించమని భావం.

**17) క్రింది వానిలో రెండు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు వ్రాయండి** **2×4=8**

■ క్రింది ప్రశ్నలకు ఎనిమిది వాక్యాలు విషయము ఆధారంగా వ్రాయాలి. (8×1/2=4మార్కు)

**i) శివధనుర్భంగం సన్నివేశాన్ని సొంతమాటల్లో వ్రాయండి.**

యాగాన్ని రక్షించిన తరువాత రామలక్ష్మణులు విశ్వామిత్రునితో కలిసి శివధనుస్సును చూడటానికై మిథిలా నగరానికి వస్తారు. మిథిలా నగరానికి రాజు జనకమహారాజు. విశ్వామిత్రుని రాకను తెలుసుకొని జనకమహారాజు వారికి ఎదురుగా వెళ్ళి అతిథి మర్యాదలు చేశాడు.

పిమ్మట విశ్వామిత్రుడు జనకమహారాజుతో – "రాజా శ్రీరామునికి ధనస్సును చూపించు" అని పలికాడు. వెంటే జనకమహారాజు యొక్క ఆదేశంతో మంత్రులు అంత:పురంలో ప్రవేశించారు. బలవంతులైన ఐదువేలమంది రాకుమారులు ఎనిమిది చక్రాలతో కూడిన శివధనస్సు గల పెట్టెను మిక్కిలి కష్టంతో తీసుకొని వచ్చారు.

విశ్వామిత్రుడు శ్రీరామునితో "నాయనా! ఈ ధనస్సును చూడు" అ పలికాడు. శ్రీరాముడు విశ్వామిత్రుని మాటలు విని ధనస్సును చూచి "దివ్యమైన, పవిత్రమైన ఈ ధనస్సును చేతితో స్పృశించుచున్నాను" అని అన్నాడు. వెంటనే విశ్వామిత్రుడు, జనకమహారాజు అట్లే అని పలికారు. పిమ్మట శ్రీరాముడు మహర్షి మాటలను అనుసరించి అవలీలగా ధనస్సు మధ్యభాగంలో పట్టుకున్నాడు. అల్లెత్రాడును ఎక్కుపెట్టాడు. వెనువెంటనే ధనస్సు విరిగిపోయింది. జనకుడు దశరధుని ఆహ్వానించి వైభవంగా సీతారాముల వివాహం చేశాడు.

**ii) శ్రీరాముడి ఆజ్ఞమేరకు హనుమంతుడు లంకలో ప్రవేశించి సీతను చూసి మాట్లాడిన వృత్తాంతం రాయండి.**

హనుమంతుడు అశోకవనంలో సీతను చూచాడు. తన మాటల ద్వారా తాను రామదూతనని సీతకు నమ్మకం కలిగించాడు. సీత కోరికపై హనుమ, రాముని రూపగుణాలను వర్ణించి చెప్పాడు. తాను తెచ్చిన రామముద్రికను హనుమ సీతకు ఇచ్చాడు.

రామ ముద్రికను చూసి సీత ఆనందభరితురాలయ్యింది. సీత తన దీనావస్థను హనుమంతునికి చెప్పింది. రాముణ్ణి త్వరగా లంకకు తీసుకువచ్చి తనను రాక్షసుల చెరనుండి విడిపించమని సీత హనుమంతుని కోరింది.

హనుమంతుడు సీతను తన వీపుమీద కూర్చోమన్నాడు. అలా చేస్తే వెంటనే సీతను రాముని వద్దకు తీసుకొని వెళ్ళగలనన్నాడు. కానీ సీతమ్మ అందుకు నిరాకరించింది. సీత తాను పరపురుషుని తాకనని చెప్పింది. అప్పుడు హనుమ సీతను రాముడు గుర్తించే ఆనవాలును ఇమ్మని అడిగాడు. సీత తన చూడామణిని హనుమకు ఇచ్చింది.

సీతను వెంటనే రాముని వద్దకు తీసుకొని వెళ్ళి సీతారాములకు ఆనందం కలిగించాలని హనుమ భావించాడు. రాముని క్షేమవార్తను చెప్పి సీత ప్రాణాను నిలబెట్టాడని వారి సంభాషణ వల్ల తెలుస్తుంది.

**iii) కైక కోరిన వరములేవి? వాటి పర్యావసానాన్ని వివరించండి.**

ప్రజల కోరిక మేరకు దశరధుడు రాముడికి యువరాజు పట్టాభిషేకం నిర్ణయించాడు రాజాజ్ఞతో మంత్రులు పట్టాభిషేకానికి ఏర్పాటుచేస్తున్నారు. రాముని పట్టాభిషేక వార్త కైకదాసి మంధరకు తెలిసింది. ఆవార్తను మంధర కైకకు చెప్పింది. ఆమె సంతోషించింది. మంధర దుర్బోధతో కైక మనస్సు మారింది. కోపగృహంలో చేరిన కైకను దశరధుడు బ్రతిమాలగ ఆమె రెండువరములు కోరింది. ఒకటి భరతుని పట్టాభిషేకం, రాముని వనవాసం దశరదుడు వనవాసానికి పంపవద్దని బ్రతిమలాడిన కైక మనస్సు మారలేదు. తండ్రి మాట జవదాటని రాముడు వనవాసానికి సిద్ధమై తల్లి కౌసల్యను దర్శించగా తల్లి దు:ఖిస్తుంది తనవెంటవస్తానంటుంది రాముడు వారిస్తాడు. లక్ష్మణుడు, సీత తమ వెంటరావడానికి సిద్ధపడగా కైకేయి వారికి నారచీరలు ఇస్తుంది. సుమంతుడు రథాన్ని సిద్ధం చేయగా సీతారామ లక్ష్మణులు రథం ఎక్కి పౌరులు వెంటరాగ అడవికి వెళ్ళారు.

**iv) రామరావణ యుద్ధాన్ని గురించి వివరించండి.**

రావణుడు ప్రయోగించిన శక్తి ఆయుధం లక్ష్మణుడి గుండెపై నాటుకుంది. లక్ష్మణుడు స్పృహ తప్పాడు. హనుమంతుడు రావణుడి వక్షస్థలంపై గుద్ది క్రింద పడేటట్లు చేశాడు. రాముడు హనుమ భుజాలపై కూర్చొని, రావణునితో యుద్ధం చేసి, రావణుని ధనుస్సను విరాచాడు. రావణుని కిరీటం నేలపై పడింది. రాముడు రావణునితో "యుద్ధంలో అలసిపోయావు. విశ్రాంతి తీసుకొని రా, నా బలం చూపిస్తా" అన్నాడు.

రాముడు కుంభకర్ణుని చంపాడు. లక్ష్మణుడు ఐంద్రాస్త్రంతో ఇంద్రజిత్తును చంపాడు. రావణుడు శక్తిని ప్రయోగించాడు. రాముడు దాన్ని ప్రార్థించాడు. లక్ష్మణుడు పడిపోయాడు. రాముని విలువిద్య ముందు రావణుడు నిలువ లేక పరుగు తీశాడు. హనుమంతుడు ఔషధీ పర్వతాన్ని తెచ్చి, లక్ష్మణుడిని బ్రతికించాడు.

ఇంద్రుడు రామునకు దివ్యరథాన్ని పంపాడు. రాముడు ఆ రథం ఎక్కిరావణుడితో యుద్ధం చేశాడు. క్రమంగా రాముని ముందు రావణుడు నిలువ లేకపోయాడు. రావణుని సారథి రథాన్ని ప్రక్కకు మళ్ళించాడు. రావణుడు సారథిపై కోపించాడు. అగస్త్యమహర్షి రామునికి, ఆదిత్య హృదయం ఉపదేశించాడు. రాముడి బాణాలు తగిలి రావణుని తలలు తెగిపడ్డాయి. కాని తిరిగి మొలుస్తున్నాయి.

రామరావణ యుద్ధానికి సాటి రామ, రావణ యుద్ధమే. మాతలి బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించమని రామునికి సూచించాడు. రాముని బ్రహ్మాస్త్రంతో రావణుడు మరణించాడు.